క్లుప్తంగా

అభివృద్ధికి చిరునామాగా జగనన్న పాలన



కుంబరినౌగాం సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

కంచిలి: జగనన్న పరిపాలన అభివృద్ధికి చిరునామాగా నిలిచిందని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండపల్లి, కుంబరినౌగాం, మకరాంపురం సచివాలయాల పరిధిలో శుక్రవారం మూడు సచివాలయ భవనాలు, జెడ్పీ ఉన్నత పాఠశాల అదనపు భవనాలు, విద్యార్థుల డైనింగ్ హాల్, ప్రహరీలను ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, ఏఎంసీ చైర్మన్ బతకల మోహనరావు, కుంబరినౌగాం సర్పంచ్ హరిబంధు జన్ని, తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ అప్పారావు

ఇచ్ఛాపురం రూరల్: బూర్జపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు నర్తు గంగయ్యను, మొర్రి రవికుమార్, బాలకృష్ణలను ఎంఈఓ కురమాన అప్పారావు ఘనంగా సన్మానించారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో హెచ్‌ఎం రేఖ, కృష్ణకుమార్, కొప్పల ధనలక్ష్మి, ఏఈ అట్టాడ సునీల్‌కుమార్, దున్న ఆనంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కులగణనతో అన్ని వర్గాలకు మేలు



దుక్క లోకేశ్వరరావు

ఇచ్ఛాపురం: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కులగణనతో అన్నివర్గాల వారికి మేలు జరుగుతుందని రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వందేళ్ల తరువాత కులగణన చేస్తూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షణీయమని పేర్కొన్నారు.

దేవీ నవరాత్రులకు పందిరిరాట



పందిరిరాట వేస్తున్న భక్తులు

కాశీబుగ్గ: దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 19వ వార్డు సూదికొండ గ్రామంలో దుర్గాదేవి పూజా మండపం నిర్మాణానికి శుక్రవారం పందిరిరాట వేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ షు బృందావతి, శిష్టు గోపి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఆదర్శ పాఠశాల విద్యార్థులు

ఇచ్ఛాపురం: స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు పురుషోత్తపురం ఆదర్శ పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ జి.శివప్రసాద్ తెలిపారు. ఇటీవల శ్రీకాకుళంలో జరిగిన జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ క్రీడా పోటీల్లో అండర్–14, 17 చెస్ విభాగంలో సీహెచ్ చైతన్య, యు.లిఖిత్‌సాయిరెడ్డి, స్కిప్పింగ్‌లో ఎ.గణేష్, పి.సుధీర్, బ్యాడ్మింటన్ అండర్–14 విభాగంలో కీర్తిప్రసన్న, రగ్బీ అండర్–17 విభాగంలో పి.దేవకి ఎంపికయ్యారు. వీరిని పీడీ సుధాకర్, ఎం.సురేష్, ఎస్ఎంసీ జి.అశోక్, అనూష శుక్రవారం అభినందించారు.

నేడు ఉప్పలాంలో గడపగడపకు మన ప్రభుత్వం

సోంపేట: మండలంలోని ఉప్పలాం పంచాయతీలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ డాక్టర్ నిమ్మనదాస్ ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ పాల్గొంటారని పేర్కొన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్స్‌పై శిక్షణ

కాశీబుగ్గ: జంతు, వృక్ష, భౌతిక, రసాయన శాస్త్ర ప్రయోగాలపై ఇంటర్మీడియెట్ విద్యార్థులకు అధ్యాపకులు రోజూ తర్ఫీదు ఇవ్వాలని ఇంటర్ విద్య జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి దుర్గారావు సూచించారు. ఈ మేరకు శుక్రవారం కాశీబుగ్గ శ్రీచైతన్య కళాశాలలో టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో సమావేశమై సలహాలు, సూచనలు అందించారు.



మందస: మూలిపాడులో మట్టి, బియ్యం సేకరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



కవిటి: శిలగాం ఉన్నత పాఠశాల విద్యార్థుల ర్యాలీ



ఇచ్ఛాపురం రూరల్: ధర్మపురం హైస్కూల్లో..

అమరవీరులను స్మరించుకుందాం

దేశం కోసం ప్రాణాలర్పించిన అమర వీరులకు గుర్తుగా శుక్రవారం వాడవాడలా మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. విద్యార్థులు జాతీయ జెండాలతో ర్యాలీగా వెళ్లి ప్రతి ఇంటి నుంచి మట్టిని సేకరించారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కంచిలి: జలంత్రకోటలో దేశనేతల ఫొటోలతో ర్యాలీ



టెక్కలి: బొప్పాయిపురంలో మేరా మట్టి మేరా దేశ్ ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు



కవిటి: రాజపురం బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల చైతన్య ర్యాలీ



కాశీబుగ్గ: మేరీ మట్టి–మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా మట్టిని వేస్తున్న ఉపాధ్యాయినులు



కోటబొమ్మాళి: చీపుర్లపాడులో విద్యార్థుల ర్యాలీ



టెక్కలి: లింగాలవలసలో మట్టిని సేకరిస్తున్న విద్యార్థులు, గ్రామస్తులు

గోవిందపురంలో కాఫీ విత్ క్లాప్‌మిత్ర



సంతబొమ్మాళి: క్లాప్‌మిత్రలను సన్మానిస్తున్న దృశ్యం

సంతబొమ్మాళి: గోవిందపురం పంచాయతీలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం వద్ద శుక్రవారం కాఫీ విత్ క్లాప్‌మిత్ర కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో ప్రేమలీల అధ్యక్షతన సర్పంచ్ ఆర్.రామిరెడ్డి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఢిల్లేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు ఆర్.ప్రసాద్‌రెడ్డి, వైద్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు రూరల్: డోకులపాడులో సర్పంచ్ వడ్డి సరిత, ఎంపీటీసీ కొయిరి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం క్లీన్ ఏపీ–జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా క్లాప్ మిత్రలతో కాఫీ, స్వచ్ఛత హై సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఈశ్వరమ్మ, సచివాలయ కో ఆర్డినేటర్ వడ్డి కరుణకర్, పార్టీ నాయకులు కొయిరి ఢిల్లీరావు, ఈఓపీఆర్డీ తిరుమలరావు పాల్గొన్నారు.

నందిగాం: మండల కేంద్రం నందిగాంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం వద్ద సర్పంచ్ జడ్యాడ రమణమ్మ అధ్యక్షతన స్వచ్ఛత హీ సేవ, కాఫీవిత్ క్లాప్‌మిత్ర కార్యక్రమంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, జేసీఎస్ కన్వీనర్ జడ్యాడ జయరాం, అంబోడి విష్ణు, ఈఓపీఆర్డీ రాజారావు, డీపీఆర్‌సీ పేరాడ ఆనందరావు, మండల రిసోర్సు పర్సన్ అట్టాడ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వైపరీత్యాలపై సన్నద్ధత కీలకం



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌డీఆర్ఎఫ్ అధికారి

కవిటి: ప్రకృతి వైపరీత్యాలు ఎదురైన సందర్భాలలో సన్నద్ధత చర్యల్లో అందరి భాగస్వామ్యం అవసరమని జాతీయ విపత్తు నివారణ సంస్థ అధికారులు పేర్కొన్నారు. కవిటి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పి.శేఖర్ అధ్యక్షతన మండల స్థాయి అధికారులు, ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బందితో శుక్రవారం సమావేశం ఏర్పాటుచేశారు. మత్స్యకార గ్రామాల్లో శనివారం నిర్వహించనున్న మాక్‌డ్రిల్‌పై చర్చించారు. ఎంపీడీఓ పి.సూర్యనారాయణ, ఎస్ఐ కె.రాము, డీటీ రామచంద్రరావు, ఈఓపీఆర్డీ శివాజీ పాణిగ్రాహి, సర్పంచ్ పి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

గుడ్ టచ్–బ్యాడ్ టచ్‌పై అవగాహన



మాట్లాడుతున్న పలాస జూనియర్ సివిల్ జడ్జి చక్రవర్తి

కాశీబుగ్గ: పలాస మండల లీగల్ సర్వీస్ అథారిటీ, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంజేపీ బాలికల వసతిగృహంలో శుక్రవారం గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి చక్రవర్తి మల్లా హాజరై బాలబాలికలకు సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.విశ్వేశ్వరరావు, ఫయాజ్ అహ్మద్, జాయింట్ సెక్రటరీ, అనిల్‌రాజ్, రవికుమార్, కామేశ్వరరావు పట్నాయక్, రజనీకుమార్, దేవరాజ్, శ్యామ్, ప్రభాకర్, చిట్టిబాబు, గణేష్, గోవిందు, ప్రిన్సిపాల్ కె.విద్యాధర్, వైస్ ప్రిన్సిపాల్ స్వాతి, స్వప్న, రాజ్యలక్ష్మి, ప్రమీల, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్వామిత్వ సర్వేపై అవగాహన

సోంపేట/ఇచ్ఛాపురం రూరల్: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం స్వామిత్వ సర్వేపై గ్రామస్థాయి సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టెక్కలి డీఎల్‌పీఓ ఐ.వెంకటరమణ, ఎంపీడీఓ బెందాళం వెంకటరమణ, ఈఓపీఆర్డీ వి.వెంకటేశ్వరులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఇచ్ఛాపురంలో జరిగిన కార్యక్రమంలో డీఎల్‌పీఓతో పాటు ఎంపీడీఓ ఎం.ఈశ్వరరావు, ట్రైనీ చిత్రాడ మహేష్, కార్యదర్శులు పాల్గొన్నారు.

స్వామినాథన్‌కు ఘన నివాళులు



పలాస: బ్రాహ్మణతర్లాలో ఎం.ఎస్.స్వామినాథన్ చిత్రపటం వద్ద నివాళ్లు అర్పిస్తున్న ఉపాధ్యాయులు



మందస: ఎంఎస్ఎస్ఎన్ ఆకృతిలో ఆకట్టుకున్న జాతీయ సేవాపథకం వలంటీర్లు



ఇచ్ఛాపురం: ప్రభుత్వోన్నత పాఠశాలలో స్వామినాథన్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మందస: హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్‌కు బాలిగాం ఆదిత్య కళాశాలలో శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు. ప్రిన్సిపల్స్ బొంగి ప్రవీణ్, మార్పు హరికృష్ణప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

పలాస: బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో స్వామినాథన్‌కు ఘనంగా నివాళ్లు అర్పించారు. హరితక్లబ్, జూనియర్ రెడ్‌క్రాస్‌క్లబ్‌లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కొర్ల వైకుంఠరావు, ఎస్వీ రమణరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఎస్.విశ్వనాథం ఆధ్వర్యంలో స్వామినాథన్‌కు నివాళులు అర్పించారు.

నేటి నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష ఆరోగ్య శిబిరాలు

టెక్కలి: మండలంలో శనివారం నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సిహెచ్.లక్ష్మీబాయి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3న లింగాలవలసలో మొదలై 26న బొప్పాయిపురంలో ఏర్పాటు చేసే శిబిరంతో కార్యక్రమం ముగుస్తుందని పేర్కొన్నారు.

మందస: మండలంలో ఈ నెల 30న గిరిజన పంచాయతీ చీపిలో జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ డొక్కరి దానయ్య, జడ్పీటీసీ సవర చంద్రమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు చెప్పారు. మందసలో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని కోరారు.

పలాస జీఆర్‌పీ స్టేషన్ తనిఖీ

కాశీబుగ్గ: పలాస రైల్వేస్టేషన్ ఆవరణలోని జీఆర్‌పీ పోలీసు స్టేషన్‌ను శుక్రవారం సబ్ డివిజన్ రైల్వే డీఎస్పీ బి.మోహనరావు తనిఖీ చేశారు. సిబ్బందికి సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో ఎస్ఐ ఎస్.కె.షరీఫ్, శ్రీకాకుళం ఓపీ జి.శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్ కోదండరావు, రమేష్‌కుమార్, రైటర్ శ్రీను, డీఈఓ నవీన్, క్రైమ్ పార్టీ, చైల్డ్‌లైన్ జె.భాగ్యరెడ్డి పాల్గొన్నారు.

నేడు న్యాయవిజ్ఞాన సదస్సు

టెక్కలి: టెక్కలి విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నట్లు కోర్టు సిబ్బంది శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌హెచ్‌ఆర్.తేజ చక్రవర్తి మల్ల ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగులు, వృద్ధుల హక్కులపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 11కు సదస్సు ప్రారంభమవుతుందని తెలిపారు.

సంక్షిప్తంగా..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సంతబొమ్మాళి: టౌన్‌ఫీడర్‌కు సంబంధించి కండక్టర్ చార్జ్ చేస్తున్న కారణంగా సంతబొమ్మాళి మండల కేంద్రంలో శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఎం.శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు ప్రభుత్వ భవనాల ప్రారంభం

పలాస: మండలంలోని అల్లుకోల గ్రామంలో నిర్మించిన గ్రామ సచివాలయం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలను శనివారం ఉదయం 10 గంటలకు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రారంభించనున్నారని మండల సచివాలయం కన్వీనర్ దువ్వాడ రవి ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ప్రారంభిస్తారని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను ఎంపీపీ ఉంగ ప్రవీణ, వైఎస్సార్ సీపీ మండల కమిటీ అధ్యక్షుడు పైల చిట్టిబాబు శుక్రవారం పర్యవేక్షించారు.

ప్రథమ చికిత్సపై అవగాహన అవసరం

టెక్కలి: రోడ్డు ప్రమాదాలు సంభవించినపుడు తీవ్ర గాయాల పాలైన క్షతగాత్రులను రక్షించే క్రమంలో ప్రథమ చికిత్సపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఏఈఎంఎస్ మేనేజర్ హరిప్రసాద్ అన్నారు. శుక్రవారం టెక్కలి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో 108 సిబ్బందికి ఒక్కరోజు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ట్రైనర్ ఎన్.కృష్ణ, టెక్నీషియన్లు పాల్గొన్నారు.

కిడ్నీ బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

పలాస: ఉద్దానం ప్రాంతంలో అత్యధిక సంఖ్యలో కిడ్నీ వ్యాధి గ్రస్తులు మృత్యువాత పడుతున్నారని, వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రముఖ రచయిత, పరిశోధకుడు బద్రి కూర్మారావు కోరారు. ఇటీవల మాకన్నపల్లి, బొడ్డపాడు గ్రామాల్లో కిడ్నీ వ్యాధులతో మృతి చెందిన కుటుంబాలను శుక్రవారం పరామర్శించి సహాయ సహకారాలు అందజేశారు.

లడ్డూ అ'ధర'హో!



ఇచ్ఛాపురం రూరల్: మండపల్లి పంచాయతీ బుడ్డేపుపేటలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం 51 కేజీల లడ్డూను వేలం వేశారు. అదే గ్రామానికి చెందిన కాయ తరిణమ్మ రూ.56,666లకు లడ్డూ దక్కించుకున్నారు. అనంతరం బాహుదాన దిలో వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.

వృద్ధులకు ఆహారం

కాశీబుగ్గ: పలాస సత్యసాయిసేవా సమితి మందిరంలో శుక్రవారం డాక్టర్ పాపినాయుడు, కుమార్తె నీరజలు లయన్స్ క్లబ్ ఆఫ్ పలాస –కాశీబుగ్గ ఆధ్వర్యంలో 79 మంది అనాథ వృద్ధులకు ఆహారం అందజేశారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

ఇచ్ఛాపురం: ఈ నెల 24న ఎల్‌మాక్స్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన రత్తకన్న గ్రామ యువకుడు చిడిపోతు దిలీప్(17) చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందినట్లు ఏఎస్ఐ గోపాలకృష్ణ తెలిపారు. మృతుడి తండ్రి ధర్మారాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న ఆటో డ్రైవర్లు

నందిగాం: వరుసగా ఐదో ఏట వాహనమిత్ర పథకం అందజేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని పలువురు ఆటో డ్రైవర్లు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం నందిగాం సచివాలయం వద్ద ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, జేసీఎస్ కన్వీనర్ జడ్యాడ జయరాం ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో అంబోడి విష్ణు, పంచాయతీ కార్యదర్శి లత పాల్గొన్నారు.

శివాలయం ముఖద్వారం ప్రారంభం



ముఖద్వారాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ

కంచిలి: మకరాంపురంలో పురాతన శివాలయం ముఖద్వారాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ శుక్రవారం ప్రాంభించారు. వైఎస్సార్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు తన తల్లిదండ్రులు దివంగత వజ్జ అప్పలస్వామి–భూదేవిల జ్ఞాపకార్థం రూ.3లక్షలు సొంత నిధులతో నిర్మించారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, ఏఎంసీ అధ్యక్షుడు బతకల మోహనరావు, ఇప్పిలి కృష్ణారావు, కొల్లి ఈశ్వరరావు, దుర్గాసి ధర్మారావు పాల్గొన్నారు.

స్పీడ్ బ్రేకర్ల తొలగింపు

సాక్షి ఎఫెక్ట్



ఈదుపురం వద్ద స్పీడ్‌బ్రేకర్లను తొలగిస్తున్న అధికారులు

ఇచ్ఛాపురం రూరల్: నూతనంగా నిర్మించిన ఎస్‌కేఈ రోడ్డును తవ్వేసి ఇష్టారాజ్యంగా స్పీడ్ బ్రేకర్లు వేయడంతో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారంటూ ఇటీవల 'సాక్షి'లో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. ఆర్‌అండ్‌బీ అధికారులు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తూ ఇచ్ఛాపురం బెల్లుపడ నుంచి కవిటి మండలం బెజ్జిపుట్టుగ వరకు అక్రమంగా నిర్మించిన స్పీడ్ బ్రేకర్లను ప్రొక్లెయినర్లతో తొలగించారు. జనవాసాలు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో తామే స్పీడ్ బ్రేకర్లు నిర్మిస్తామని, ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని జేఈ మోహనరావు హెచ్చరించారు.

రూ.3 కోట్లతో కేటీ రోడ్డు ఆధునికీకరణ



మున్సిపల్ చైర్మన్ గిరిబాబుకు వినతిపత్రం అందిస్తున్న కో–ఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ జంటపట్టణాలను కలిపే కేటీ రోడ్డును రూ.3 కోట్లతో ఆధునీకరించేందుకు వచ్చే నెల నుంచి పనులు ప్రారంభిస్తామని మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా చంద్రబాబు అరెస్టు అక్రమం అంటూ తొమ్మిది మంది టీడీపీ కౌన్సిలర్లు సమావేశం నుంచి బాయ్‌కట్ చేశారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ పలు సమస్యలు విన్నవించారు. పలాస ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో సదరం సర్టిఫికెట్ల మంజూరులో అవకతవకలు జరుగుతున్నాయని కో–ఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్ ఫిర్యాదు చేశారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోర కృష్ణారావు, మీసాల సురేష్‌బాబు, ప్రభుత్వ విప్ శంకర్‌పండా, దువ్వాడ శ్రీకాంత్, సనపల సింహాచలం, శర్వాణ గీత, పప్పల ప్రసాదరావు, బెల్లాల శ్రీనివాసరావు, గుజ్జు జోగారావు, రోణంకి శ్రీనివాసరావు, కమిషనర్ నాగేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



టెక్కలి ఎంజేపీ ఏపీ గురుకుల పాఠశాలలో వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

టెక్కలి: సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలో వివిధ పాఠశాలల్లో నిర్వహించిన వ్యాస రచన పోటీలకు విశేష స్పందన లభించింది. 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 'ఆచార్య దేవోభవ' అనే అంశంపై పోటీలు నిర్వహించారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన వారిని జిల్లాస్థాయి పోటీలకు పంపిస్తామని సత్యసాయి సేవా సంస్థల జోనల్ కన్వీనర్ చంటి తెలిపారు. కార్యక్రమంలో బి.అన్నపూర్ణమ్మ, భవాని తదితరులు పాల్గొన్నారు.